## విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన

# అర్జీలను పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జరిగింది.ఈ సందర్భంగా వారి నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కొరకు వ్యయ,ప్రయాసలతో,ఆర్థిక ఇబ్బందులతో ఎంతో దూరం నుంచి వచ్చారన్నారు.వీరి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు.అర్హత ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను అందించే విధంగా కృషి చేయాలన్నారు.వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఫిర్యాదులు పునరావృతమైతే అధికారులను ఉపేక్షించేదిలేదన్నారు.అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.విభిన్న ప్రతిభావంతులకు వారి వైకల్యాన్ని గుర్తించి సదరం ధ్రువీకరణ పత్రాలను,రేషన్ కార్డు,పెన్షన్ల మంజూరుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని మంజూరుకు చర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు అర్చనకు ఆయన సూచించారు.విభిన్న ప్రతిభావంతులకు నెలవారి మందులను పంచాయతీలలో మాసంలో రెండుసార్లు 104 వాహనముల ద్వారా ఉచితంగా అందజేస్తారని ఈ అవకాశమును అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక వెసులుబాటు పొందాలన్నారు.పంచాయతీల్లోని మారుమూల గ్రామాలకు 104 వాహనముల ద్వారా మందుల పంపిణీ సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆయన సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాల వివరాల నివేదికను తయారుచేసి అందించాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి 11 దరఖాస్తులు వచ్చాయన్నారు.జిల్లాలో వరి సాగుకు సంబంధించి ఎన్ని ఎకరాల్లో పంట పండిరచారు,ధాన్యం దిగుమతి,అమ్మకాలు,నిల్వలపై ఆరా తీశారు.వర్షాభావం కారణంగా నిల్వ ఉన్న ధాన్యమునకు ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణకు జిల్లా కలెక్టర్ సూచించారు.జనవరి నెల మొదటి వారంలో లక్ష గృహప్రవేశాల కార్యక్రమం సందర్భంగా గృహాల యొక్క ప్రగతిపై మండల ప్రత్యేక అధికారులను, మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆరా తీశారు.గడువులోపు పూర్తి లక్ష్యాలను సాధించని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని కలెక్టర్ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను

# భర్తరఫ్ చేయాలి

- డాక్టర్ అంబేద్కర్‌కు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి
- దళిత ప్రజా సంఘాల నిరసన



**అమలాపురం (నవభూమి)** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ రాజ్యాంగాన్ని అపవిత్రం చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సాయంత్రం అమలాపురం గడియార స్తంభం సెంటర్లో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు డౌన్ డౌన్ అమిత్ షా డాక్టర్ అంబేద్కర్ పట్ల బిజెపి కులతత్వ రాజకీయాలు నశించాలి తక్షణం కేంద్ర మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక చైర్మన్ రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డిబి లోక్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మంత్రులు అంబేద్కర్ పట్ల అంబేద్కర్ రచించిన అత్యున్నత రాజ్యాంగం పట్ల విషం గక్కుతూ అవమానించడం అత్యంత దారుణమని కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న అమిత్ షా రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగం రచించిన అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు ఆర్ఎస్ఎస్ విష రాజకీయాలతో అంబేద్కర్ ను అవహేళన చేస్తున్నారు అని ఆరోపించారు తక్షణం కేంద్ర మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగాన్ని రక్షించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు అమిత్ షామాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులందర్నీ ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు రేవు తిరుపతిరావు పెంయ్యల శ్రీనివాసరావు పాలమూరు మోహన్ బాబు సాపే బాల రవి కుంచె చంటి సెట్టు బత్తుల తులసిరావు చీకురుమల్లి కిరణ్ కుమార్ గూటం సాయి మాకే సిద్దు గోగి మూర్తి ముత్తా బత్తుల శ్రీనివాసరావు గెద్దాడ బుద్ధరాజు పోతుల బుజ్జి ఉబ్బన శ్రీను కొండేపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మాట ఇస్తున్నా.. ఒళ్లొంచి పనిచేస్తా..

**పార్వతీపురం-నవభూమి:** మాట ఇస్తున్నా.. ప్రజల కోసం ఒళ్లొంచి పనిచేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం సాలూరు మండలం సిరివర రోడ్డు పనులకు సంబంధించి మక్కువ మండలం బాగుజోల వద్ద శంకుస్థాపన చేశారు. తొలుత ఆయన సాలూరు నుంచి మండలంలో మామిడిపల్లి మీదుగా మక్కువ మండలం బాగుజోలకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనలో పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల రోడ్ల పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సిరివరకు రూ. 9.50 కోట్లతో నిర్మించనున్న 9 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జోరున వర్షం కురుస్తున్నా.. బురదలో కిలోమీటరు వరకు నడుచుకుంటూ కొండపై ఉన్న చిలక మెండంగి గ్రామానికి చేరుకున్నారు. ఆ ప్రాంతంలో కొద్దిసేపు పర్యటించారు. స్థానికులతో కలిసి థింసా నృత్యం చేశారు. అనంతరం తిరిగి ఆయన బాగుజోలకు చేరుకున్నారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో గిరిజనుల కష్టాలు తెలుసుకోవడానికే వచ్చా. రాష్ట్రంలో బీటీ,సీసీ రోడ్లతో పాటు వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాలు తదితర



వాటి నాణ్యతపై ప్రజలు గట్టిగా నిలబడాలి. నాణ్యతపై ప్రజలు ప్రశ్నిస్తే కలెక్టర్ మరింత చురుగ్గా పనిచేయడానికి వీలుంటుంది. సిరవర రోడ్డు పనులను డిప్యూటీ సీఎం పేషి నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తాం' అని పవన్ అన్నారు.

**ఏ కష్టమొచ్చినా తెలియజేయాలి..**

' ప్రజల సంక్షేమం కోసం నాతో పాటు పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, నేను ఉన్నాం. మేమంతా కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. యువతకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. గిరిజన యువత వివిధ నైపుణ్యాల సాధనకు కృషి చేయాలి. నైపుణ్యాలు సాధిస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. మన్యంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం దృష్టికి తేవాలి.' అని డిప్యూటీ సీఎం అన్నారు.

**ఆ నిధులు ఏం చేశారో?**

' గత ప్రభుత్వం మద్యంపై 25 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చింది. మూడు జిల్లాల్లో వివిధ ఆస్తులు తాకట్టు పెట్టి 15 వేల నుంచి 20 వేల కోట్ల వరకు రుణాలు తెఇచ్చారు. అయినా గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేయలేకపోయారు.. వెనుకబడిన జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది.' అని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు.

**నిధుల సమస్య ఉన్నా..**'ప్రతి రెండు నెలలకొకసారి మన్యం ప్రాంతాల్లో పర్యటిస్తా. క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తా. సీఎం చంద్రబాబునాయుడుతో చర్చించి ఉపాధి హామీ పథకం కింద రూ.రూ.46 కోట్లతో అల్లూరి, పార్వతీపురం జిల్లాల్లో 19 పంచాయతీలకు రోడ్లు మంజూరు చేశాం. నిధులకు కొంత ఇబ్బంది ఉన్నా.. కేంద్రం నుంచి ఉపాధి హామీ నిధులు తెచ్చి రోడ్ల నిర్మాణాలకు చేస్తున్నాం. కేంద్రహెూంమంత్రి అమిత్‌షాకు పార్వతీపురం మన్యం జిల్లా సవర సంస్కృతి పెయింటింగ్ అందించా.' అని డిప్యూటీ సీఎం తెలిపారు.

# 21న వైసిపి అధినేత మాజీ సీఎం పుట్టినరోజు వేడుకలు

### విజయవంతం చేయాలని నాయకులకు, వైసీపీ శ్రేణులకు పిలుపు

### మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 20 నవభూమి** మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈనెల 21 తేదీన శనివారం శింగనమల నియోజక వర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రం సమీపంలోని చెరువు కట్ట వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఆయనకు పార్టీ శ్రేణుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 8:30 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ఉదయం 10:30 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యం

### అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం డిసెంబర్ 20 నవభూమి** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అనంతపూర్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 18న క్రీడోత్సవాలు ప్రారంభమై 20 తేదీ కి ముగిసాయి. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. అనంతపురం జిల్లా క్రీడల గురించి విద్యార్థుల ప్రతిభ గురించి ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో క్రీడల్లో విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లి క్రీడల్లో మంచి బహుమతులు తీసుకురావాలని అనంతపూర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ నగరంలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల విద్యార్థులు పాటల పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో విజయం సాధించిన వారికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






### ఎస్సీ నియోజకవర్గంలో

# దళితులకు అన్యాయం

- ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు 5 లక్షలు డిమాండ్ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తల్లి లీలావతి
- శింగనమలలో ఎమ్మెల్యేతల్లి సామాజిక వర్గానికే ప్రాధాన్యత
- ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వార్తలురాస్తే కేసులు నమోదుచేయిస్తా
- ఓ విలేఖరికి బెదిరింపులు

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 20 నవభూమి** అనంతపురం ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలు అంటే అందులో అనంతపూర్ జిల్లాలో శింగనమల నియోజకవర్గం గత 30 సంవత్సరాల నుంచి ఎస్సీ రిజర్వు నియోజవర్గంగా ఏర్పాటు చేశారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర నియోజకవర్గాన్ని కూడా ఎస్సీ నియోజకవర్గంగా 2009లో కేంద్ర ప్రభుత్వం మార్చడం జరిగింది. ఈ నేపథ్యంలో శింగనమల నియోజవర్గంలో ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న దళితులకు న్యాయం జరగడంలేదని శింగనమల నియోజకవర్గ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 2024 సంవత్సరంలో మే 13న సాధారణ ఎన్నికలు ను నిర్వహించారు. 2019లో శింగనమల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీ బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి 46 వేల 500 భారీ మెజార్టీతో బండారు శ్రావణి పై విజయం సాధించారు. ఆ తర్వాత గత ఐదు సంవత్సరాల నుంచి బండారు శ్రావణి శ్రీ ప్రతిపక్షంలో ఉన్నారు. 2024లో కూటమి అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీ పోటీ చేశారు.ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు పై 8 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి అయింది. అయితే ఎమ్మెల్యే ఆరు నెలల నుంచి సరిగా అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే బండారు శ్రావణి డమ్మీ ఎమ్మెల్యేగా ఉన్నట్లు సమాచారం.అయితే ఎమ్మెల్యే తల్లి బండారు లీలావతి అన్ని తానై నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన వ్యక్తులకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, స్టోర్ డీలర్ల పోస్టులు ఇవ్వకుండా ఇతర పార్టీ వ్యక్తులకు అవినీతికి పాల్పడి ఆ పోస్టులను ప్రతిపక్ష పార్టీ వారికి ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. శింగనమల నియోజవర్గం గాలదిన్నె మండలం కణంపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు దళిత సామాజిక వర్గానికి చెందిన నేత ప్రసాద్ తనకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు విషయంలో అన్యాయం జరిగిందని అనంతపూర్ నగరంలోని అరవింద నగర్లో ఎమ్మెల్యే శ్రావణి ఇంటి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి తమ కుటుంబం తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. తనకు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగము ఇవ్వాలని ఎమ్మెల్యే తల్లి బండారు లీలావతిని డిమాండ్ చేశారు. అయితే ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు తమ కుటుంబానికి ఇవ్వకుండా ప్రత్యర్థ పార్టీకి చెందిన వ్యక్తికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు 5 లక్షల రూపాయల కు అమ్ముకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు గట్టిగా అడిగినందుకు కణంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కి చెందిన వర్గీయులలు తమ ఇంటికి వచ్చి అనుచరులతో నానా మాటలు అనడం జరిగిందని ఆయన ఎద్దేవ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ అడిగినందుకు తనపై, తమ్ముడుపై, నాన్నపై అక్రమ కేసులు పెట్టిస్తానని ఎమ్మెల్యే బెదిరించారని అందులో భాగంగా తనను ఎమ్మెల్యే ఇంటికి పిలిపించి సీఐ, ఎస్ఐలకు ఫోన్ చేసి ప్రసాద్ పై అక్రమంగా కేసులు నమోదు చేయాలని చెప్పడం జరిగిందన్నారు. తనకు జరిగిన అన్యాయం గురించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు ఫిర్యాదు చేస్తానని చెప్పి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని ఆయన వాపోయారు. అదే ఏప్రిల్ నెలలో బండారు శ్రావణి కి ఎమ్మెల్యే టికెట్ రావడంతో తాను గార్లదిన్నె మండలంలో కణంపల్లి గ్రామంలో విస్తృతంగా



ప్రచారం చేసి ఎమ్మెల్యేని కల్పించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం తమ కుటుంబానికి అన్యాయం జరిగిందని మీడియాతో వెల్లడించారు. ఎమ్మెల్యే తండ్రి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఎమ్మెల్యే తల్లి యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళా. అయితే శింగనమల నియోజకవర్గంలో 70 వేల ఓటర్లు దళితులు ఉంటే బి దళితులకు న్యాయం చేయకుండా ఎమ్మెల్యే తల్లి లీలావతి యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని నిజమైన దళితులకు అన్యాయం జరుగుతోందని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు.ఏప్రిల్ నెలలో పాత్రికేయుడు పై దాడి, వ్యతిరేకంగా వార్తలు రాస్తే కేసులు బనాయిస్తం 2024 ఏప్రిల్ 8 తేదీన ప్రముఖ పత్రిక జిల్లా ప్రతినిధి పై బండారు శ్రావణి వర్గీయులు విచక్షణంగా దాడి చేశారు. దాడి చేసిన విషయంపై అనంతపూర్ నగరంలో నాలుగో పోలీస్ స్టేషన్లో ఆ పత్రిక జిల్లాప్రతినిధి ఫిర్యాదు చేశారు. అందులో 6 మంది వ్యక్తులు విలేఖరి బాల మురళీధర్ అనే వ్యక్తిపై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి చేసిన వారిలో నార్పల మండలం బొందల వాడ గ్రామానికి చెందిన దళిత యువకుడు రాజేంద్ర, అగ్రవర్ణాలకు చెందిన దినేష్ రెడ్డి, భరత్ రెడ్డి ఇంకో ముగ్గురు వ్యక్తులు విలేకరిపై దాడి చేసినట్లు ఫోర్త్ పోలీస్ స్టేషన్లో కేసులు కూడా నమోదు అయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఓ పత్రిక జిల్లా ప్రతినిధి శింగనమల నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తల్లిని ప్రశ్నించగా ఇసుక అక్రమ రవాణాలో తమకు సంబంధం లేదని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే విలేకరిపై పరువు నష్టం దావా వేస్తామని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే వర్గీయులు ఎమ్మార్పీఎస్ నాయకుడు, మాజీ జెడ్పీటీసి బెదిరించినట్లు తెలుస్తోంది. గతంలో ఈ విలేకరిపై అగ్రవర్ణాలతో నానా మాటలు అన్నారని ఆ విలేఖరి పలువురుతో చర్చించారు. ఇటీవల కాలంలో బుక్కరాయసముద్ర మండలం జన చైతన్య కాలనీకి చెందిన మైనార్టీ నాయకుడు ఆ ఆ విలేకరిని సోషల్ మీడియాలో తిట్టించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అనంతపురం నగర డీఎస్పీకి ఆ పాత్రికేయుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం అందుతోంది.

# సుజుకిమెగా మేళ సర్వీసును ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్

**అనంతపురం డిసెంబర్ 20 నవభూమి** నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నందు జయలక్ష్మి మారుతి సుజుకి వారు ఏర్పాటు చేసిన మెగా వెహికల్ సర్వీస్ మేళా కార్యక్రమాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లాలో మారుతీ సుజికీ వారు వాహనదారులకు మంచి సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ మేళాను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వాహనదారులకు పిలుపునిచ్చారు. సుజుకి కార్లలో ప్రయాణం కంఫర్ట్ గా ఉంటుందని ఎక్కువ మైలేజ్ ను ఇస్తుందని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు.



## నియామకపత్రం అందజేత



**అనంతపురం డిసెంబర్ 20 నవభూమి** అనంతపురం జిల్లా కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కమిటీలోకి కళ్యాణ్ దుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామవాసి అయిన దాసరి శ్రీనివాసులను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య, , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాల్ల నాగేంద్ర రాష్ట్ర ప్రచార కార్యదర్శి విటల్ గౌడ్ , నరేష్ వీరేష్ తదితరులు పాల్గొని నూతన కమిటీలోకి ఆహ్వానించడం జరిగినది. దాసరి శ్రీనివాసులు గత పది సంవత్సరాలుగా కురుబ సంఘము బీసీ సంఘాలలో పనిచేసిన అనుభవంతో ఈరోజు జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగినది శ్రీనివాసులు రాబోవు రోజుల్లో కూడా కులంలోని కులస్తులను చైతన్య పరుస్తూ కులాభివృద్ధికి పాటుపడాలని కురుమ సంఘం నాయకులు తెలియజేశారు కళ్యాణదుర్గం లోని కురువలను ముఖ్యంగా చైతన్యవంతులు చేసి రాజకీయంగా ఆర్థికంగా సామాజికపరంగా ముందుకు తీసుకెళ్తారని శ్రీనివాసులు ఈ సభాముఖంగా తెలియజేశాడు.

## సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలి

**జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్**



**బాపట్ల – నవభూమి :** ప్రభుత్వ రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు సందర్భంగా కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులతో నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. ఇంధనం అందరికీ అవసరమని ప్రజలు అందరు కూడా జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. ఇంధనాన్ని ప్రజలు ఆదా చేసి భావితరాల భవిష్యత్తుకు మరింత ఇంధనాలు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం 300 యూనిట్లు లోపు గృహాలకు రాయితీపై సోలార్ విద్యుత్తును అందించడానికి చర్యలు తీసుకుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ విద్యుత్ శాఖ ఇంజనీర్ ఆంజనేయులు,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెరుగు శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తా: చైర్మన్ జీవీ రెడ్డి

**గుంటూరు–నవభూమి:** దివాలా దశలో ఉన్న ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేసి అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని, ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని చైర్మన్ జీవీ రెడ్డి చెప్పారు. గుంటూరులో శుక్రవారం కేబుల్ ఆపరేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఫోన్ (ట్రిపుల్ ప్లే) సర్వీసును నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీఫైబర్ నెట్‌ను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అయితే, వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏపీ ఫైబర్ నెట్‌ను సర్వనాశనం చేశారని ఆరోపించారు. వైసీపీ ఏపీ ఫైబర్ నెట్‌ను తన జేబు సంస్థగా వాడుకుందని, అడ్డగోలు నియామకాలు చేపట్టారని, ఆఖరికి రాంగోపాల్‌వర్మ వ్యూహం సినిమాకు రూ. 2.15 కోట్లు ఫైబర్ నెట్ సంస్థ నుంచే దోచి పెట్టారని దుయ్యబట్టారు.

## పేద కుటుంబాలకు

# చీరలు వస్త్రాలు పంపిణీ

- నిత్యవసర సరుకుల కిట్లను అందజేసిన
- అరవింద్ అరసవిల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**దెందులూరు. డిసెంబరు 20నవభూమి** జిల్లాలో విద్య వైద్యం సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కేలపురి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్. మరియు అరసవిల్లి అరవింద్ చారిటబుల్ ట్రక్ చైర్మన్ అరసవిల్లి అరవింద్ అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్, ఎక్సీల్లా ఎడ్యుకేషన్ గ్రూప్ అధినేత, అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అరసవిల్లి అరవింద్ ఆధ్వర్యంలో సౌత్ యూనివర్సిటీ (యుఎస్ఏ) సహకారంతో సెమీ క్రిస్టమస్ వేడుకలు జిల్లాలోని దెందులూరు మండల కొవ్వలి, దెందులూరు, అమ్మపాలెం, వేగవరం గ్రామాల్లోని గల చర్చిలలోగురువారం ఉదయం అరసవిల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు క్రిస్టియన్ కుటుంబాలకు అవసరమగు నిత్యావసర సరుకులను మరియు స్త్రీలకు చీరలను పంపిణీ చేశారు. ముందుగా ఆయా చర్చిల నందు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ప్రెసిడెంట్ అరసవిల్లి అరవింద్ తమ చుట్టూ ఉన్న సమాజానికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ అందించాలని ఇంకా ఎలాంటి అనేక సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని తపించి ఒక మంచి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి అని ఆయన చేస్తున్న సేవలను వివరించారు. ఈ ట్రస్ట్ స్థాపించినప్పటినుండి ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో ఆర్థిక పరమైన సహాయాలు అందించి అనేక వేలమంది ప్రజల్లో మరియు వందల మంది కుటుంబాలలలో నిజమైన వెలుగులు నింపారని, ఇతరులకు సేవ అందించే విషయంలో అది ఎలాంటిదైనా సరే ఎప్పుడు వెనకడుగు వేయొద్దు అని తమ ట్రస్ట్ సబ్యులకు పిలుపునిచ్చినట్టుగా తెలియజేసారు. ఈకార్యక్రమంలో





చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పలువురు చర్చి ఫాదర్స్, పేద కుటుంబాల ప్రజలు పాల్గొన్నారు. ఏలూరులోని కొత్తపేటలో కృపా సహవాస సంఘం ఆధ్వర్యంలో రెవరెండ్ దైవజనులు కే కిష్టా పర్ ఆధ్వర్యంలో 50 మందికి చీరలు బియ్యం కందిపప్పు ఆయిల్ నిత్యసర్ సభ్యులను అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జ్ షేక్ అయ్యూర్ అక్కిపల్లి గోపి సిబ్బంది ఆధ్వర్యంలో దుస్తులను అందజేశారు

## ఉడకని అన్నం..

# నీళ్ల చారు..మాకు వద్దు

- పాఠశాలకే క్యారియర్ బాక్సులు తెచ్చుకుంటున్న పరిస్థితి
- ఉడికీ ఉడకని అన్నం ఎలా తింటారు..?
- నాసిరకంగా మధ్యాహ్న భోజనం
- పట్టించుకోని అధికారులు



**హొళగుంద. డిసెంబర్ 18(నవభూమి)** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నోట్లో పెట్టుకోలేనంత దారుణంగా (ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు) ఉందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక ఆహార భోజనం అందించెందుకు కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని ప్రారంభించింది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది పర్యవేక్షణ లోపంతో అధికారులు పట్టించుకోక పోవడంతో,మధ్యాహ్న భోజనం నిర్వాకులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దింతో విద్యార్థులు ఈ భోజనం ఎలా తినాలని ప్రశ్నిస్తుంన్నారు. హొళగుంద మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో దాదాపు 300 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం మాత్రం 250 మంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు. అయితే మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారని విద్యార్థులు వపోతున్నారు. చేసేదేమీ లేక విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి మధ్యాహ్న భోజనం చేసి తిరిగి పాఠశాలకు వస్తున్నారు. కొందరు విద్యార్థులు ఏకంగా పాఠశాలకే క్యారియర్ బాక్సులు తెచ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. విషయంపై గతంలోనే ఉపాధ్యాయులకు చెప్పినా భోజనంలో మార్పు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. పిల్లలకు రోజూ ఇలాంటి భోజనం పెడితే ఎలా తినాలని పోయారు. ఆఖరికి తాము ఇళ్ల నుంచి క్యారియర్ తీసుకొస్తామని విద్యార్థులు చెబుతున్నా వినకుండా మధ్యాహ్నం పాఠశాలకు గేట్లు వేస్తున్నారని తెలిపారు. అధికారులు పట్టించకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి తప్పులు మరీ జరగకుండా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ విషయంపై హెచ్ఎం కేశవ్ కుమార్ ను వివరణ కోరగా విద్యార్థులు భోజనం బాగాలేదని ఇళ్లకు వెళుతున్నారని దీంతో వాళ్లకు చిక్కి కోడిగుడ్లు ఇవ్వలేదన్నారు.







## పీఎం పసల్ భీమా పథకం కింద రైతులను లబ్ధిదారులుగా చేర్చాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**



**బాపట్ల – నవభూమి :** ప్రధానమంత్రి పసల్ భీమా పథకం కింద రైతులను లబ్ధిదారులుగా చేర్చాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పీఎం పసల్ భీమా పథకంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో జరిగింది.పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకి లబ్ధి చేకూరేలా భీమా పథకాన్ని వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు.ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు బాపట్ల జిల్లాలో 1.40 లక్షల మంది ఉన్నారన్నారు.సిసిఆర్సి కార్డులు పొందిన కౌలు రైతులు 23 వేల మంది ఉన్నారన్నారు.రైతులే ప్రీమియం చెల్లించేలా చైతన్య పరచాలన్నారు.తద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలన్నారు. రైతుల కొరకు గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.భీమా పథకాల నమోదు కొరకు జిల్లాలో 247 కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు.ప్రస్తుతం 412 హెక్టార్లకు 414 మంది రైతులు మాత్రమే భీమా పథకం ప్రీమియం చెల్లించారన్నారు.రైతులంతా పసల్ భీమా పథకం సద్వినియోగం చేసుకునేలా వ్యవసాయశాఖ అధికారులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రైతులకు ఎలాంటి పంటనష్టం జరగకుండా ఉండాలంటే ఈ పథకం ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు పంటలకు భీమా అమలవుతుందన్నారు.ప్రకృతి విపత్తు సమయంలో పంటలు దెబ్బతిన్న వారందరికీ భీమా వర్తిస్తుందనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ,ఉద్యానవనశాఖ అధికారి జెన్నెమ్మ,జలవనరులశాఖ ఎస్ఈ వెంకటరత్నం,సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శివకృష్ణ,టాటా ఏఐజి ఏజెన్సీ,అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని అధికారంలోకి తీసుకొని
# రావడానికి కృషి చేయాలి

- మాజీమంత్రి,వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి
- అట్టహాసంగా నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయం ప్రారంభం














**నెల్లూరు,డిసెంబర్ 20,(నవభూమి):**:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నూతనంగా ఎన్నికైన నెల్లూరు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతిఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ... వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నంలో అనుబంధ విభాగాల పాత్ర చాలా ముఖ్యమని,వివిధ విభాగాల అధ్యక్షులందరూ శక్తికి మించి కృషి చేసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి సహకరించాలని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి కోరారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు సెంటర్ ప్రాంతంలో నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ,శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మేరిగ మురళీధర్,మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్,మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి,మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ అహ్మద్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,ఏపీ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి,మాజీ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిలు పాల్గొని.. మాజీ మంత్రి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డితో కలిసి అట్టహాసంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,మండల కన్వీనర్లు,మున్సిపల్ చైర్మన్లు,మండల పరిషత్ అధ్యక్షులు,జెడ్పిటిసి సభ్యులు,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదు

- రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల – నవభూమి :** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ,వార్డు సచివాలయ మహిళా పోలీసుల సహకారంతో ఒంటరిగా నివాసముండే మహిళలు, వృద్ధుల యొక్క వివరాలను సేకరించుకొని ఆ ప్రాంతాలలో ఎక్కువ పెట్రోలింగ్ నిర్వహించుకుంటూ తరచు వారి గృహాలను సందర్శిస్తూ ఉండాలన్నారు.ఒంటరిగా నివాసం వుంటున్న వ్యక్తులు గృహాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,తద్వారా ఎవరు వస్తున్నారు అనే విషయాన్ని ముందుగానే తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎవరి ప్రవర్తనపైనైనా అనుమానం కలిగిన వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి తెలపాలన్నారు.కొందరు వ్యక్తులు నిర్లక్ష్యంగా, అతి వేగంగా వాహనాలు నడపడం వలన, రోడ్డు భద్రత నియమాలు పాటించక పోవడం వలన రోడ్డు ప్రమాదాలు సంబవిస్తున్నాయని,రోడ్డు ప్రమాదాల వలన తరచూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు పోలీస్ అధికారులు సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారన్నారు.వాహనదారులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడం జరిగిందని, పాత నేరస్తులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం ఉంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో,ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. నేరాలను కట్టడి చేసేందుకు ముఖ్యమైన కూడళ్ళు, రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని,వాటిని ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు.అనంతరం క్రైమ్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని పొందుపరుస్తూ సక్రమంగా రికార్డులను నిర్వహించాలని,స్టేషన్ పరిధిలో ఎక్కువగా జరిగే నేరాల గురించి వాటి దర్యాప్తును ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాలు పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు,శాఖ పరంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలప వచ్చని, సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు .స్టేషన్ పరిసరాలను,వివిధ నేరాలలో సీజ్ చెయ్యబడిన వాహనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎమ్ డి మొయిన్, చీరాల ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,రూరల్ సీఐ శేషగిరిరావు,టూ టౌన్ సీఐ భూషణం ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ని కలిసిన రాయపురెడ్డి కృష్ణ



**మాడుగుల డిసెంబర్ 20 నవభూమి** ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ని మాడుగుల నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ శుక్రవారం రాడిసన్ బ్లూ హోటల్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. శనివారం అనంతగిరి మండలం నుంచి వయా మాడుగుల నియోజక వర్గం కే కోటపాడు మండలం, దేవరాపల్లి మండలం మీదుగా రానున్న పవన్ కళ్యాణ్ కి దేవరాపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన నాయకులు నుంచి ఘనంగా స్వాగతం పలకనున్నట్లు ఆయన తెలిపారు. దేవరాపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, డిసెంబర్ 20 (నవభూమి)** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛందోలు గ్రామానికి చెందిన పేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆయుబ్ ( ఛందోలు ) , మాజీ కో ఆప్షన్ సభ్యులు ,షేక్ బాష, బహదూర్ బాష ,షేక్ ఇబ్రహీం, షేక్ హాబీబ్ ,రియాజ్ బేగ్ ,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆలూరు



**అనంతపురం డిసెంబర్ 20 నవభూమి** మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు వైసీపీ నేత ఆలూరు సాంబశివా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ఆలూరు సాంబశివారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విజయవాడలోని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన అనంతపురం ఉమ్మడి జిల్లా నేతల సమావేశంలో వైసీపీ నేత సాంబశివరెడ్డి పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శింగనమల నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం చేయాలని వైసీపీ నేతకు సూచించారు.

### జేఎన్టీయూ అంతర కళాశాల

# బాలుర క్రికెట్ పోటీలు

- హేలాపురి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్ కళాశాల బాలుర క్రికెట్ టోర్నమెంట్





**దెందులూరు డిసెంబర్ 20 నవభూమి** దెందులూరు మండలంలోని గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని వేగవరం హేలాపురి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న జేఎన్టీయూ అంతర కళాశాల బాలుర క్రికెట్ పోటీలను దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం లావణ్య. కాలేజీ ఏవో కరుణానిధితో కలిసి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను పరిశీలించారు. శుక్రవారం ఉదయం వాసవి ఇంజనీరింగ్ కళాశాల తాడేపల్లిగూడెం వర్సెస్ కాకినాడ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కాలేజీ మధ్య హోరాహోరి పోటీ జరిగింది. క్రికెట్ మ్యాచ్ లో టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ ఎంచుకున్న వాసవి ఇంజనీరింగ్ కాలేజీ తాడేపల్లిగూడెం కాలేజీ  ఓవర్లలో 99 పరుగులు చేసి 8 వికెట్లను కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కాకినాడ కిడ్స్ కాలేజీ 12.4 ఓవర్లలో 102 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా అవార్డును నరేంద్ర కిడ్స్ కాలేజీ విద్యార్థి కైవసం చేసుకున్న జరిగింది. మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రిన్సిపాల్ ఎం లావణ్య. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ క్రీడాకారులకు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన ఎస్ ఆర్ కె ఆర్ భీమవరం వర్సెస్ ఏలూరు



కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీ మధ్య జరిగిన పోటీల్లో ఏలూరు కాలేజీ ఇంజనీరింగ్ ఆఫ్ అండ్ టెక్నాలజీ కాలేజీ 102 పరుగులు చేసి ఆలౌట్ అయింది ఎస్ ఆర్ కె ఆర్ కాలేజీ క్రీడాకారులు 13.4 ఓవర్లలో 103 పరుగులు  చేసి విజయం సాధించారు. వీరిని కాలేజీ హెచ్ఎం ఎం లావణ్య ఏవో కరుణానిధి మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు

## తడిచిన ధాన్యం,రైతులను ఆదుకోండి.రైతులు

**మాడుగుల డిసెంబర్ 20 నవభూమి** మండలం లోని అకాల వర్షాల కారణంగా రైతులు పొలాల్లో ఎక్కడ నూర్చిన ధాన్యం అక్కడే ఉండడం వలన వర్షాలకు తడిచిపోయాయని రైతులు వాపోతున్నారు. ఎక్కడ నూర్చిన ధాన్యం అక్కడే ఉండడం వలన తడిచిన ధాన్యం మిల్లర్లు కొనడం లేదని రైతుల ఆవేదన. అలాగే వరి లో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన మిల్లర్లు తీసుకో లేదని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు సహకారం అందించాలని , ధాన్యం కూడా మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన..మంత్రి గొట్టిపాటి రవికుమార్





**పంగులూరు, డిసెంబర్ 20 (నవభూమి)** జె పంగులూరు మండలం జాగర్లమూడి వారిపాలెం లో తెదేపా సీనియర్ నేత తెలగతోటి రాధాకృష్ణ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఈరోజు వారి నివాసానికి వెళ్లి రాధాకృష్ణను పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అదేవిధంగా జాగర్లమూడివారిపాలెం మాజీ సర్పంచ్ జాగర్లమూడి వాయునందనరావు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే ధూళిపాళ్ల సుబ్బారావు ఇటీవల మోకాలి ఆపరేషన్ చేయించుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు.

# 24 శ్రీ సాని లింగా 3వ ఉరుసు- ఎ- షరీఫ్



**కౌతాళం డిసెంబర్ 24. (నవ భూమి న్యూస్):**కౌతాళం లోని శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గాలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సాని ఖాదర్ లింగ సాహెబ్ 3వ ఉరుసు కర్ణాటక బళ్లారి జిల్లా కురుగోడులో ఈనెల 24 తేది మంగళవారం "గ్రంధము" 25 తేది బుధవారము "ఉరుసు" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కౌతాళం జగద్గురు ఖాదర్ లింగ స్వామి పీఠాధిపతి సయ్యద్ మున్న భాష తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కౌతాళం నుంచి గంధము తీసుకుని వెళ్లి ఫకీర్ సాబ్ మరియు శిష్యులతో కుటుంబ సభ్యులు కలిసి కురుగోడులోని సాని ఖాదర్ లింగ సాహెబ్ కి గంధం తీసుకెళ్లడం జరుగుతుంది 25 ఉర్సు సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన వాళ్లతో ఆ రాత్రి ఖావాలి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . అలాగే 26 ముగింపు సభతో అందరికీ భోజనం సౌకర్యం కూడా జరుగుతుంది అని కౌతాళం జగద్గురు ఖాదర్ లింగస్వామి పీఠాధిపతి సయ్యద్ మున్నా భాష తెలియజేశారు. కనుక భక్తులు ఉరుసు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు చేపడుతున్నట్లు తెలియజేశారు.

# ఆధార్ క్యాంప్‌ను 2వ రోజు నిర్వహణ



**కౌతాళం డిసెంబర్ 21. (నవ భూమి న్యూస్ ):**కౌతాళం మండలం లోని ఎరిగేరి గ్రామ సచివాలయం నందు నిర్వహిస్తున్న" ఆధార్ క్యాంప్ " ను 2 వ రోజు నిర్వహించారు. ఆధార్ క్యాంప్ ఎక్కువ సేవలను పరిశీలించిన ఎంపీడీవో సుబ్బరాజు, తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి , విస్తరణ అధికారి యోగేశ్వర్ రెడ్డి, హాజరైన బదినేహాల్ గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రాజేంద్రుడు, డిపార్ట్ మెంట్ తరుపున అంగన్వాడి టీచర్స్ శిరీష, తిప్పమ్మ, శారద , లోకమ్మ తదితరుల పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బరాజు తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 0- 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలను వారి తల్లిదండ్రులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**మడకశిర,డిసెంబర్ 20, నవ భూమి:**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మాజీ సింగల్ విండో అధ్యక్షులు గురుమూర్తి స్వామి పేర్కొన్నారు. శుక్రవారం రొళ్ల మండలం మల్లీన మడుగు పంచాయతీలో తాసిల్దార్ షేక్షావల్లి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించి వినతులను స్వీకరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సింగల్ అధ్యక్షులు గురుమూర్తి స్వామి మాట్లాడుతూ..వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులను ఆందోళనకు తీవ్రంగా గురి చేసిందని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సమస్యల పరిష్కారంలో బాపట్ల జిల్లా నెంబర్‌వన్‌గా

# నిలవాలంటే అధికారులు నిబద్ధతతో పని చేయాలి



### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో బాపట్ల జిల్లా నెంబర్ వన్ గా నిలవాలంటే అధికారులు నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లిప్తంగా ఉంటే వేటు తప్పదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి భూ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సులలో నమోదైన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలన్నారు. జనవరి మూడో తేదీన రీజనల్ స్థాయి రెవెన్యూ అధికారుల సమావేశం ఒంగోలులో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రెవిన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ హాజరవుతారన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అంశాలన్నింటిలో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. ప్రధానంగా 22%ఖు%లో భూముల తొలగింపు ప్రక్రియపై పునః పరిశీలన చేయాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల రిజిస్ట్రేషన్ చట్టబద్ధంగా జరిగిందా, లేదా ఉల్లంఘన జరిగితే సమగ్ర పరిశీలన తదుపరి నివేదిక అందజేయాలన్నారు. చుక్కల భూమి, దేవాదాయ భూముల వివరాలు పక్కాగా సిద్ధం చేయాలన్నారు. వీటిపై నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రెవిన్యూ సదస్సులో నమోదైన ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో 3,084 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. 579అర్జీలు పరిష్కారం కాగా, మిగిలినవి పెండింగ్లో ఉండడంపై రెవెన్యూ డివిజన్ ల వారీగా సమీక్షించారు. చిన్నగంజాం మండలంలో నమోదైన అర్జీలు అధికంగా పరిష్కారం కాగా మిగిలినవి పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పన్ను వసూలు అధికంగా జరిగితే తద్వారా పంట కాల్వలను అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. రైతులకే మేలు జరుగుతుందనే విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. భూముల రీ సర్వేలో 3,290 అర్జీలు నమోదయాయని, 144 అర్జీలు పరిష్కారం కాగా మిగిలినవి ఎందుకు పరిష్కారం కాలేదని అధికారులను ప్రశ్నించారు. 1,60,147 హాజరాళ్ళు జిల్లాకు రాగా వాటిపై ఎలాంటి బొమ్మలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ అత్యంత వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వస్తున్న అర్జీలు నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే అధిక సంఖ్యలో పునరావృతం అవుతున్నాయన్నారు. ప్రజలలో అసంతృప్తిని తొలగించడానికి ప్రతి అర్జీకి నాణ్యతా ప్రమాణాలతో తహసిల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. రెవిన్యూ అంశాలపై అధికారులు నిర్లిప్తంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. సూచించిన ప్రతి అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. స్వామిత్వ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నిషేధిత భూముల జాబితా పునః పరిశీలన ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ వీక్షణ సమావేశంలో ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు,

# 8 గొర్రెలపై చిరుత దాడి

**మడకశిర,డిసెంబర్20, నవభూమి:**గుడిబండ మండలం కొండకు ఆనుకుని ఉండడంతో చిరుత సంచారం అధికమైంది. గుడిబండ చుట్టుపక్కల గ్రామాలలో చిరుత సంచారిస్తుండడంతో ప్రజలు భయంతో గురి అవుతున్నారు. గురువారం రాత్రి గుడిబండ మండలం మద్దనకుంట గ్రామంలో 8 గొర్రెల పై దాడి చేసి ఒక ఎనుము దూడ పై దాడి చేసింది. చిరుత సంచారం పై అటవీశాఖ అధికారులకు పలుమార్లు గ్రామవాసులు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోక జాప్యం వహించడంతో చిరుత సంచారం ఎక్కువై గ్రామంలోని గొర్రె మేకల పై దాడి ఎక్కువైంది. గ్రామంలోని కోటా వీధి,మోరబాగల్ రోడ్డులో గల ఎస్సీ ఎస్టీ బీసీ తదితర ప్రజలు దాదాపు కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారు. గత రెండు సంవత్సరాలుగా చిరుత సంచారంతో మండలంలోని పలు గ్రామాలలో మేకలు,గొర్రెలు, పశువులు గేదె తదితర మూగజీవులపై చిరుత దాడి జరుగుతూనే ఉంది ఈ విషయం కొన్ని పత్రికలో కూడా ప్రచురణమైంది. కానీ ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా వన్యప్రాణులు కాపాడే పనిలో పూర్తిగా విఫలమైనట్లు మండల కేంద్రంలోని గుడిబండ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంతకుముందు గుడిబండ మండలం చుట్టుపక్కల గ్రామాల్లో శ్రీరామప్ప ఇంటి ఆవరణంలో తాను పెంచి పోషించుకున్న కుక్కపై సుమారు రాత్రి పది గంటల సమయంలో చిరుత దాడి చేసిందని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ



క్రమంలో మా ఇల్లు మా గ్రామానికి చెందిన కొండకు అనుకొని ఉండడం కొన్ని దశాబ్దాలుగా మా గ్రామం కొండకు కోనుకొని ఉండడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనన్నారు. చిరుత గ్రామాల్లో సంచరిస్తుంటే ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా పర్యటించి అవగాహన కలిగిస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రాత్రి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే ఉదయం పర్యటించి ప్రజలకు అవగాహన నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలపైనే ఎదురుదాడికి దిగారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అడవిలో జీవిస్తున్న చిరుత ఎలుగుబంటి తదితర వన్యప్రణాలను కాపాడందుకే మీకు మీ అటవీశాఖ అధికారులకు లక్షల్లో ఖర్చు చేస్తుందని మీ కుటుంబాలకు భరోసాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక మొత్తంలో నెలసరి జీతం చెల్లించడంతోపాటు అనేక సదుపాయాలు కల్పిస్తుందని ఆయన అటవీ శాఖ అధికారులకు హితఉ పలికారు. ఈ క్రమంలో ఇదే విషయంపై పలుమార్లు ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ గుడిబండ గ్రామం కొండ ప్రాంతం కావడంతో చిరుత సంచారం జరుగుతున్న విషయం వాస్తవం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా పై అధికారులతో మాట్లాడండి అని డివిజన్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ని సంప్రదించాలని నాకు నాలుగు మండలాలు ఇన్చార్జిగా ఉంటున్నానని అటవీ శాఖ లో తగినంత సిబ్బంది లేకపోవడంతోని ఇలాంటివి జరుగుతున్నాయని సాకు చెప్పి తల దాచుకుంటున్నారరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిరుత సంచారంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరారు.

## తడిచిన వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి వాసుదేవరావు



**మాడుగుల డిసెంబర్ 20 నవభూమి** మాడుగుల : మండలం లోని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తడిచిన వరి పంట పొలాల్లో వరి పనలను మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మండలం లోని 11 వేల ఎకరాల్లో వరి పంట ను రైతులు సాగుచేస్తున్నారని ఆయన అన్నారు.అలాగే ఈ వర్షాలకు రైతులు పొలాల్లో కోసి ఆరబెట్టిన వరి పనలను వర్షం తగ్గుముఖం పట్టిన తరువాత లీటరు నీటిలో 50 గ్రాముల ఉప్పు కలిపి తడిచిన వరి పనల పై పిచికారి చేస్తే ధాన్యం మొలకెత్తకుండా , రంగు మారకుండా ఉంటాయని తెలిపారు.

## మడకశిర పట్టణంలో 13,19 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే



**మడకశిర,డిసెంబర్ 20,నవభూమి:**మడకశిర మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను పరిష్కారం దిశగా అడుగులు వెయ్యాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం మడకశిర మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యలను వార్డులలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.మడకశిర పట్టణం కోట వీధి 13 వ వార్డ్ మరియు బెగార్లపల్లి 19వ వార్డ్ నందు పర్యటించి దీర్ఘకాలికంగా నెలకొన్నసమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులో ప్రజలకు తాగునీటి సమస్య , పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఏర్పాటు, గురించి మున్సిపల్ అధికారులు మరియు ప్రజలను మమేకం చేస్తూ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, బలరాం , ఉమాశంకర్,మేఘన రమేష్, మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగు యువత తిమ్మరాజు, డీలర్ రవికుమార్ చంద్రశేఖర్ సోము, నాయకులు పాల్గొన్నారు.

## 'పెనుగొండ'కు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**గుంటూరు–నవభూమి:** ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దీపిక అభ్యుదయ 'వ్యాస సంపుటి'కి గాను ఆయన ఈ అవార్డు పొందారు. గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్న పెనుగొండ 1985–90 మధ్యకాలంలో గుంటూరులో విశాలాంధ్ర విలేకరిగా పనిచేస్తుండగా తాను ఆంధ్రపత్రికలో పనిచేస్తుండే వాడినని, నాటి నుంచి కూడా తనకు ఎంతో సాన్నిహిత్యం వుందని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా తన ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.పెనుగొండ వారు తెలుగు సాహిత్యంలో చేసిన కృషికి గాను అజో–విభో కందాళం వారి 'జీవన సాఫల్య పురస్కారం' లభించింది. గతంలో అధికార భాషా సంఘం వారి తెలుగు భాషా పురస్కారం (2003)లో, ప్రజాకవి సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం (2003) లభించాయి. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు.

### భూ సంబంధిత సమస్యలు...

# సత్వర పరిష్కార దిశగా చర్యలు

- సీఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాళ్లు
- లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- రెవెన్యూ సదస్సులో మంత్రి గొట్టిపాటి రవికుమార్









**అద్దంకి, డిసెంబర్ 20 (నవభూమి)** గత ప్రభుత్వ అధికార దుర్వినియోగం, అస్తవ్యస్థ పాలనతో ఏర్పడ్డ భూ సంబంధిత సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అత్యధిక శాతం ప్రజల నుంచి భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తులు రావడంతో వాటిని శాశ్వత ప్రాతిపదికన వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులతో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, భూ సంబంధిత సమస్యలను పరిష్కరించి,అర్హులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.రెవెన్యూ అధికారులతో సమావేశం భారీగా తరలి వచ్చిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ అనంతరం సంబంధిత రెవెన్యూ ఉన్నతాధికారులు, వీఆర్వో లతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశం నిర్వహించారు. మొత్తం ఎన్ని వినతులు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని నమోదు చేసి, వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలనీ, సమస్య పరిష్కారం అయ్యే వరకూ అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యలతో పాటు విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించిన వినతుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని చెప్పారు. విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.రూ.1.26 కోట్ల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.1,26,71,093 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను 111 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదే విధంగా రూ. 29,80,000 విలువైన ఎల్ ఓ సీ లను ఆరుగురు అర్హులకు అందించారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్న మంత్రి గొట్టిపాటి... ఇప్పటి వరకు అద్దంకి నియోజక వర్గంలో సుమారు.. రూ.3,68,74,641, సిఎంఆర్ఎఫ్ నిధులను బాధితులకు అందించినట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయంలో సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షగానే వున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రూ.2.60 కోట్ల సిఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాళ్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద... సామాజిక బాధ్యతగా.. అద్దంకి నియోజకవర్గ పరిధిలో విద్యుత్ శాఖ కు చెందిన సుమారు రూ. 2.60 కోట్లతో... 11 కమ్యూనిటీ హాళ్లను, ఒక కళాశాల భోజన శాలను నిర్మిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ కాలనీలలో ఎక్కువగా ఈ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా గత ప్రభుత్వ హయంలో మధ్యలోనే నిలిచిపోయిన కొన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఖాతాదారుల ఆర్థిక అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ సహకారం

**బాపట్ల – నవభూమి :** ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు యూనియన్ బ్యాంక్ సహకారం అందిస్తుంది అని యూనియన్ బ్యాంక్ కర్లపాలెం బ్రాంచ్ మేనేజర్ కె.మానస తెలిపారు.కర్లపాలెం యూనియన్ బ్యాంక్ ఆవరణలో శుక్రవారం కార్ లోన్ మేళా నిర్వహించారు.ఈ మేళా లో 0శాతం ప్రాసెసింగ్ చార్జీలు,8.3 శాతం నుండి అతి తక్కువ వడ్డీ రేట్తో ఒక్కరోజు ఆమోదంతో కార్ రుణాలు మంజూరు చేశామన్నారు. క్రిస్మస్,నూతన సంవత్సర,సంక్రాంతి పండుగల సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రుణాలు పొందిన వారు సకాలంలో క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించి యూనియన్ బ్యాంక్ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ హెడ్ భాను ఫణీంద్ర,సిబ్బంది వంనోజ్, అనీషా, నంషామ్మ, జగదీష్, గోపి,జనకమహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అమరావతికి ఆరేళ్లు నిధులు

**విజయవాడ-:** నవ్యాంధ్ర రాజధాని అమరావతి అభివృద్ధి రథ చక్రాలు పరుగులు పెట్టనున్నాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సొమ్ములు భారీ మొత్తంలో అందనున్నాయి. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ)లు ఏకంగా రూ.13,592 కోట్ల(1600 మిలియన్ డాలర్లు) పైచిలుకు మొత్తాన్ని రుణంగా అందించేందుకు సిద్ధమయ్యాయి. దీనిలో ప్రపంచ బ్యాంకు రూ.6,796 కోట్లు, ఏడీబీ మరో రూ.6,796 కోట్లు ఇవ్వనున్నాయి. ఈ మొత్తాన్ని ఆరేళ్లలో విడతలవారీగా అందించేందుకు బ్యాంకులు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించి ప్రపంచ బ్యాంకు శుక్రవారం రుణ షెడ్యూల్‌ను విడుదల చేయడంతోపాటు కొన్ని లక్ష్యాలను కూడా నిర్దేశించింది. ఈ మొత్తం నిధులను అమరావతి సమగ్ర పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు వెచ్చించాలని స్పష్టం చేసింది. తొలి విడత రుణం కింద రూ.348.33 కోట్లను జనవరి నెలాఖరు నాటికి సీఆర్‌డీఏకు అందించనున్నారు. ప్రపంచబ్యాంకు ఇచ్చే రుణాన్ని ఆరేళ్ల కాల పరిమితితో(2025-31) ఇవ్వటానికి అంగీకరించినట్టు ఆ సంస్థ రీజనల్ డైరెక్టర్ మార్టిన్ రైజర్, సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ రుణానికి సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ఆయన పంపించారు. ఈ మొత్తాన్ని ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీ కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్(ఐబీఆర్‌డీ) విభాగం ద్వారా ప్రపంచబ్యాంకు అందిస్తోంది. మరోవైపు ఏడీబీ కూడా రూ.6,796 కోట్లను ఇంతే కాలపరిమితితో ఇచ్చేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. అయితే, ఎప్పుడెప్పుడు ఎంతెంత రుణం ఇస్తుందన్న సమాచారం తెలియాల్సి ఉంది.

**ఆర్‌బీఎల్ ఆధారంగా**



ప్రపంచబ్యాంకు ఇచ్చే రుణం డిసెంబరు 19, 2024 నుంచి అమలులోకి రానుంది. తాము ఇచ్చే రుణాన్ని ఫలితం ఆధారిత రుణం(ఆర్‌బీఎల్) విధానంలో ఇస్తున్నట్టు ప్రపంచబ్యాంకు స్పష్టం చేసింది. రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి ప్రపంచబ్యాంకు కొన్ని లక్ష్యాలను కూడా పేర్కొంది. ఆ లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాల్సి ఉంటుంది. ఈ ఫలితాల సాధనను బట్టి తదుపరి రుణ మొత్తాన్ని ఇవ్వనున్నారు. కాగా, రుణానికి సంబంధించిన కొన్ని షరతులు కూడా ఉన్నాయి. వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రపంచబ్యాంకు నిర్దేశించిన లక్ష్యాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వీయ లక్ష్యాలను నిర్దేశించుకుంది. వీటిని అతిత్వరగా సాధించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇదిలావుంటే.. అమరావతి నిర్మాణంలో భాగంగా సీఆర్‌డీఏ త్వరలో పిలవనున్న టెండర్ల ప్రక్రియను ప్రపంచ బ్యాంకు బృందం కూడా పరిశీలించింది. టెండర్ల నిబంధనలను సైతం ఈ బృందం అధ్యయనం చేసింది. టెండర్ల ప్రక్రియ చేపట్టినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పనుల వరకు అన్నింటినీ ప్రపంచ బ్యాంకు బృందం పర్యవేక్షించనుంది.

**రాష్ట్ర సర్కారు నుంచి కూడా**

అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 3,644 అమెరికన్ మిలియన్ డాలర్లు(రూ.30,957.67 కోట్లు) ఖర్చు అవుతుందని ప్రపంచబ్యాంకు, ఏడీబీలకు నివేదించింది. ఈ మొత్తంలో ఆపరేషనల్ కాస్ట్ 1,784 మిలియన్ డాలర్లుగా నిర్ణయించింది. దీనిలో 1600 మిలియన్ డాలర్లను ఇచ్చేందుకు సంస్థలు సిద్ధమయ్యాయి. మిగిలిన 184 అమెరికన్ మిలియన్ డాలర్ల(రూ.1563.15 కోట్లు)ను సీఆర్‌డీ ఏ, ఏడీసీలు భరించాల్సి ఉంటుంది. వీటికి అంత ఆర్థిక పరిపుష్టి లేదు కాబట్టి ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కేటాయించాల్సి ఉంటుంది.

ఇవీ ప్రపంచ బ్యాంకు లక్ష్యాలు

**సుస్థిర రవాణా వ్యవస్థలను నెలకొల్పడం.**

అమరావతిలో 2050 నాటికి 35 లక్షల మంది ప్రజలకు వసతి కల్పించేలా మౌలిక సదుపాయాలు.

మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలో గృహాల నిర్మాణం.

ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణకు నవీ ముంబై మోడల్ అనుసరణ.

రాజధాని నగరాన్ని 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మించేలా మాస్టర్ ప్లాన్.

వచ్చే ఐదేళ్లలో అమరావతిలో 50 వేల ఉద్యోగాల కల్పన.

## గొలపల పిచ్చి మాటలు మానుకో..

### - జైభీమ్‌రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య




**బాపట్ల - నవభూమి :** బాపట్ల టీడీపీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పిచ్చి మాటలు మానుకోవాలని జైభీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య తెలిపారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు అక్రమ వ్యాపారాలకు సంపాదనపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. అక్రమంగా అతిథి భవనాన్ని నిర్మించిన సంగతి బాపట్ల మున్సిపాలిటీ వారు లిఖితపూర్వకంగా ఇచ్చినది కూడా తప్పే అన్నారు. బాపట్ల పట్టణంలో అక్రమాలపై మాట్లాడుకుండా చేయాలని గొలపల చూస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవ రమేష్ రాంజీ మాట్లాడుతూ గొలపల శ్రీనివాసరావు మా పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యపై అనుచిత వాఖ్యలు చేయటం సరికాదన్నారు. నీ అక్రమ ఆస్తులు, వ్యాపారాలపై మా పార్టీ లీగల్ టీం న్యాయపోరాటం చేయనుందన్నారు.కోటయ్యను రౌడీగా దందాలు చేస్తున్నాడని అనటంపై గొలపలపై పరువునష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ కొచ్చెర్ల వినయ్‌రాజు తదితరులున్నారు.

## ఇసుక క్వారీలు వేరే వాళ్లవి... నావి కావు

### - టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు



**బాపట్ల-నవభూమి:** నేను ఇసుక క్వారీలు లేవు..క్వారీలు చేసే వాళ్లు వేరుగా ఉన్నారు... నాపై ఆరోపణలు చేయటం పద్ధతి కాదని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జైభీమ్‌రావ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యా నా భవనానికి అనుమతులు లేవని అనటం కరెక్ట్ కాదని కోర్టు పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఇసుక క్వారీలు వేరే వాళ్లు నడుపుతున్నారని నేను నడిపితే నీకే అప్పగించేవాడినన్నారు. నాపై ఆరోపణలు చేయటం మానుకోవాలన్నారు. దళితులం అంతా కలిసి ఉంటున్నామని మాకు గొడవలు పెట్టొద్దన్నారు. ఎక్కడి నుంచో వచ్చి నువ్వు ఇక్కడ మాట్లాడటం కరెక్ట్ కాదు.. ప్రజలను దోచుకునే వృత్తి నీది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లం సరోజిని, దారా అశోక్, మండపాటి ఆంద్రేయ, అడే వంశీ తదితరులున్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురు మృతి

**గుడిబండ-నవభూమి:** అమరాపురం మండలాలకు చెందిన 14 మంది మినీ వ్యాన్‌లో ఇటీవలే తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. మళ్లీ తమ స్వగ్రామాలకు తిరిగి వస్తున్న క్రమంలో శనివారం తెల్లవారుజామున.. మడకశిర మండలం బుళ్లసముద్రం వద్ద ఆగి ఉన్న లారీని వారి వాహనం ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 14 మందిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వైసీపీకి విశాఖ డెయిరీ చైర్మన్ రాజీనామా



**విశాఖపట్నం-నవభూమి:** విశాఖలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేఖ పంపించారు. శుక్రవారం డెయిరీ డైరెక్టర్లతో సమావేశమైన ఆనంద్.. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ పదవులన్నింటి నుంచి తప్పుకొంటున్నట్లు జగన్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. ఆయనతో పాటు 12 మంది డైరెక్టర్లు కూడా పార్టీకి రాజీనామా చేశారు. ఆనంద్ 2024 ఎన్నికల్లో వైసీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తరువాత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. విశాఖ డెయిరీలో అక్రమాలు జరిగినట్టు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో విచారణకు శాసనసభా కమిటీని నియమించింది. కమిటీ ఇటీవలే విశాఖ డెయిరీని సందర్శించి అక్కడ కార్యకలాపాలు, రికార్డులను పరిశీలించింది.

## ఉప్పాడలో అలల బీభత్సం.. కూలిన 30 ఇళ్లు

**కొత్తపల్లి-నవభూమి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం ఉప్పాడ సముద్ర తీరంలో రాకాసి అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వీటి ప్రభావంతో సుమారు 30 మంది మత్స్యకారుల ఇళ్లు కూలిపోయాయి. ఉప్పాడ సూరాడపేటలో కెరటాల ఉధృతికి అంగన్‌వాడీ భవనం కుప్పకూలింది.

## ప్రాజెక్టు కమిటీల చైర్మన్ పదవులపై కసరత్తు

**అమరావతి-నవభూమి:** సాగునీటి సంఘాలకు పైస్థాయిలో ఉండే ప్రాజెక్టు కమిటీల చైర్మన్ పదవులపై తెలుగుదేశం పార్టీ అంతర్గతంగా కసరత్తు నిర్వహించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఒకవిడత పార్టీ కేంద్ర కార్యాలయంలో కూర్చుని చర్చించారు. తర్వాత అన్ని జిల్లాల మంత్రులతో పార్టీ అధినేత చంద్రబాబు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపికకు సూచనలు చేశారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 58 ప్రాజెక్టు కమిటీలకు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తారు. వీటికి దిగువ స్థాయిలో ఉన్న ప్రాథమిక నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ స్థాయి సంఘాల ఎన్నికలు ఇప్పటికే పూర్తయ్యాయి. వీటికి ఎగువన ఉన్న ప్రాజెక్టు కమిటీలకు ఇప్పుడు ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రాజెక్టు కమిటీలు కొన్నిచోట్ల జిల్లాల సరిహద్దులు దాటి రెండేసి జిల్లాలకు ఒకటి చొప్పున ఉన్నాయి. మరి కొన్ని జిల్లాల్లో మూడు నాలుగు నియోజకవర్గాలకు కలిపి ఉన్నాయి. ఇవి పెద్ద పదవులు కావడంతో టీడీపీలో పోటీ పెరిగింది. పైగా దిగువ స్థాయి కమిటీలన్నీ కూటమి పార్టీలకే దక్కడంతో ప్రాజెక్టు కమిటీ పదవుల ఏకగ్రీవ ఎన్నిక ఖాయమైంది. ఎన్నికైన వారి పదవీకాలం ఐదేళ్లు. పోటీ తీవ్రంగా ఉన్న మూడునాలుగు చోట్ల చెరి సగం కాలానికి పంచుకొనేలా కూడా ఒప్పందాలు కుదురుతున్నట్లు సమాచారం.

కొన్ని చోట్ల అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు చెరొక పార్టీకి ఇస్తున్నారు. నియోజకవర్గ నేతలకు ఈ పదవులు దక్కడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తుండటంతో వారి మధ్య అంతర్గత పోటీ నెలకొంది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాల్లో పోటీ ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. కొన్ని చోట్ల మిత్రపక్షాలకు కూడా చోటిస్తూ కసరత్తు నిర్వహించారు. వీలైనంత వరకూ సామాజిక సమతూకం, ప్రాంతీయ కోణాలు చూసి ఎంపిక చేశారు. ఒకటి రెండు చోట్ల ప్రతిపాదిత అభ్యర్థులపై ఫిర్యాదులు రావడంతో వారిని మార్చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో ఒక అభ్యర్థిపై రేషన్ బియ్యం స్మగ్లింగ్ కేసులు ఉండటంతో అతన్ని పక్కన పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. అన్ని జిల్లాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై ఏకాభిప్రాయం వచ్చిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.